ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
గురువారం। 9। అక్టోబరు। 2025 పేజీలు 5

2 కేంద్ర బృందం పర్యటన





# 14 జడ్పీటీసీ.. 136 ఎంపీటీసీ

ఈ స్థానాలకు నోటిఫికేషన్ సిద్ధం 3

పత్తి విక్రయానికి స్లాట్ 5





# కమ్మేసిన పొగమంచు

5

# కేంద్ర బృందం పర్యటన


భిక్కనూరు


ఎల్లారెడ్డి

## పంట నష్టం రోడ్ల ధ్వంసం పై అంచనా

భిక్కనూరు అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలో గత 40 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన పంట పొలాలను మరియు ధ్వంసమైన రోడ్లను కేంద్ర బృందం పర్యటనలో భాగంగా దళిత వాడకు సంబంధించిన దాషనమ్మకుంట తెగిపోవడంతో, గిద్ద హరిజనవాడకు భిక్కనూరు తో రాకపోకలు 40 రోజులుగా స్తంభించిపోయాయి.మండలంలోని చాలా గ్రామాలలో రోడ్లు ఎక్కడైతే ధ్వంసం అయ్యాయో వాటిని అంచనా వేయడంతో పాటు పర్యవేక్షించారు.అదేవిధంగా అంతంపల్లి గ్రామంలో నష్టపోయిన పంట పొలాలను ఇసుకమేటలుగా మారిన దృశ్యాన్ని చూసి, ఎన్ని ఎకరాల పంట నష్టం జరిగింది అని వ్యవసాయాధికారి అపర్ణ అని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,తహసిల్దార్ సునీత దేవి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి, ఎస్ఐ ఆంజనేయులు మరియు జిల్లా యంత్రాంగం పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో పర్యటించిన కేంద్ర బృందం

ఎల్లారెడ్డి అక్టోబర్- 8(ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి నియోజకవర్గంలో, కేంద్ర బృందం బుధవారం స్వయంగా పర్యటించారు. ఆగస్టు 27న కురిసిన అతిభారీ వర్షాలకు పోటెత్తిన వరదలతో జరిగిన పంటనష్టం, రహదారులు ధ్వంసమైన ప్రాంతాలను కేంద్ర బృందం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తో కలిసి పరిశీలించారు. నియోజకవర్గంలోని లింగంపేట మండలం లింగంపల్లి కుర్దు బ్రిడ్జిని, ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగల్ వద్ద కామారెడ్డి ఎల్లారెడ్డి ప్రధానరహదారి బ్రిడ్జి పంట పొలాలను అదేవిధంగా ఎల్లారెడ్డి పెద్ద చెరువు వద్ద పొలాలు,నాగిరెడ్డి పేట మండలంలోని మంజీరా ముంపు వరదతో దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలించారు. అనంతరం నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం ప్రాజెక్టు ఓవర్ హెడ్ వద్ద మట్టి కొట్టుకుపోయిన ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించారు. కేంద్ర బృందం సభ్యులు జిల్లా కలెక్టర్ ఇతర అధికారులతో పంట నష్టం ఆస్తి నష్టానికి జరిగిన వివరాలు సేకరించారు. వరదల వల్ల జరిగిన నష్టాన్ని నివేదిక రూపంలో కేంద్ర ప్రభుత్వానికి అందజేయనున్నట్లు, కేంద్ర బృందం తెలిపారు.కార్యక్రమంలో కేంద్ర అధికారుల బృందం సభ్యులు పీకే రాయ్, జాయింట్ సెక్రెటరీ హెూమ్ అఫైర్స్ నేతృత్వంలో మహేష్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ ఎక్స్పెండిచర్స్, సెంట్రల్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్, శ్రీనివాసు బైరి, మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి ,శశి వర్ధన్ రెడ్డి, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, ఇస్రో డిపార్ట్మెంట్ ఆఫ్ స్పేస్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థ సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బిబిపేట్

## కేంద్ర బృందం పర్యటన

### భారీ వర్షాలకు దెబ్బతిన్న వంతెనను పరిశీలించిన కేంద్ర బృందం

బిబిపేట్ ప్రజా జ్యోతి అక్టోబర్ 8
కామారెడ్డి జిల్లా బీబీపేట మండలంలో గత 40 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన పంట పొలాలను మరియు ధ్వంసమైన వంతెనను కేంద్ర బృందం పర్యటనలో భాగంగా బిబిపేట నుండి కామారెడ్డి వెళ్లే దారిలో బీబీపేట వంతెన దిగిపోవడంతో దానిని తాత్కాలిక మరమ్మత్తులతో బాగు చేశారు. ఇట్టి వంతెనను శాశ్వత పరిష్కారం కోసం కేంద్ర బృందం మండల అధికారిని అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన పంట పొలాలను ఇసుకమేటలుగా మారిన దృశ్యాన్ని చూసి, ఎన్ని ఎకరాల పంట నష్టం జరిగింది అని వ్యవసాయాధికారి రాఘవేంద్రను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,తహసిల్దార్ గంగాసాగర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్, ఎస్ఐ ప్రభాకర్, మరియు విద్యుత్ అధికారులు, మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పోచారం ప్రాజెక్ట్ ను సందర్శించిన కేంద్ర బృందం

నాగిరెడ్డిపేట్,అక్టోబర్08(ప్రజాజ్యోతి):
కామారెడ్డి జిల్లాలో ఇటీవలే కురిసిన భారీ వర్షాలతో జరిగిన నష్టాన్ని పరిశీలించేదుకు కేంద్ర అధికారుల బృందం జాయింట్ సెక్రెటరీ హెూమ్ అఫైర్స్ పీకే రాయ్ నేతృత్వంలోబుధవారం నాగిరెడ్డిపేట మండలంలో పర్యటించారు.ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట మండలంలోని జాతీయ రహదారి పక్కన బంజారా గ్రామం వద్ద మంజీరా నది వరద ఉధృతితో,అధిక వర్షాలతో దెబ్బతిన్న వరి పంట పొలాలను పరిశీలించి,నష్టపోయిన పంట వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం భారీ వరదతో పోచారం ప్రాజెక్టు కోతకు గురైన ప్రాంతాన్నిసందర్శించి పోచారం ప్రాజెక్ట్ యొక్క వివరాలతో పాటు, నష్టం ఎంత జరిగిందో జిల్లా కలెక్టర్ ఇతర అధికారులతో నష్టం అడిగి తెలుసుకున్నారు.103 సంవత్సరాల చరిత్ర గల



ప్రాజెక్ట్ భారీ వరదను సైతం తట్టుకొని నిలబడి ప్రజల ప్రాణాలు కాపాడిందని అధికారులు వారికి వివరించారు.వరదల వల్ల జరిగిన నష్టాన్ని నివేదిక రూపంలో కేంద్ర ప్రభుత్వానికి అందజేయనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ విక్టర్,శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ,జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి,ఇరిగేషన్ సీఈ శ్రీనివాస్ ఈఈ మల్లేష్,ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి,తహశీల్దార్ శ్రీనివాస్ రావు,ఎంపీడీఓ లలితా కుమారి,ఎంపీఓ ప్రభాకర్ చారీ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలిపించండి

గాంధారి, అక్టోబర్ 8 (ఆంధ్రజ్యోతి)
స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం ఎల్లారెడ్డి ఏరియా కార్యదర్శి మోతి రామ్ నాయక్ ప్రజలకు బుధవారం పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో జరిగిన సిపిఎం మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండలంలోని ఎంపీటీసీ, జట్పీటీసీ, సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికల్లో పార్టీ బలం ఉన్న చోట సిపిఎం అభ్యర్థులను నిలబెట్టాలని తెలిపారు.ముఖ్యంగా బలం లేని ప్రాంతాల్లో లౌకిక పార్టీలకు మద్దతు తెలుపుతామని చెప్పారు. బిజెపి మరియు దానికి మద్దతు తెలిపే పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు.మోతి రామ్ నాయక్ గాంధారి మండలంలో పేద ప్రజల కోసం సిపిఎం అనేక పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. పోడు భూముల పోరాటంలో జిల్లాలో 12 లక్షల ఎకరాలను పేదలకు పంపిణీ చేయించామని, ఫారెస్ట్ ఆగడాలను అరికట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను పేద ప్రజలకు పంచే కార్యక్రమంలో మండలం స్థాయి పోరాటాలు కొనసాగుతున్నాయని చెప్పారు.అలాగే, పేదలకు భూములు, ఇండ్లు, స్థలాలు, మంచినీటి వసతులు అందించే పని నిత్యం కొనసాగుతుందని, ఇలాంటి నాయకత్వానికి బలం ఇచ్చి సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల నాయకులు సరాప్, కిషన్ రావు, ప్రకాష్, రాములు, వసంతరావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన శిబిరం



గాంధారి, అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి)
జిల్లా కలెక్టర్ మరియు డిపిఆర్ఓ ఆదేశాల మేరకు బుధవారం గాంధారి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆటలు, పాటల ద్వారా విద్యార్థులకు మాదకద్రవ్యాల ప్రభావం, రోడ్డు భద్రత నియమాలు, ఓటు హక్కు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో రమేష్ రావు, విఠల్ రెడ్డి, రామచంద్రం, తిరుపతి, లక్ష్మీనారాయణ, పోశెట్టి, మహేంద్ర, దివ్య, నాగరాజు, సవిత, లతా, నరేష్, శిల్ప, కాశీరాం తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని, ఆటలు, ప్రాక్టికల్ డెమోస్ ద్వారా విజువల్ అవగాహన పొందారు. కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మాదకద్రవ్యాల హానికరత, రోడ్డు భద్రత, ప్రజాస్వామ్య బాధ్యతలపై అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

రాజంపేట, అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి)



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించడం పట్ల రాజంపేట రజక సంఘ అధ్యక్షుడు బద్రి స్వామి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేయడం న్యాయపరంగా సంతోషకరమైన పరిణామమని, రాబోయే హైకోర్టు తీర్పు కూడా బీసీలకు అనుకూలంగా రావాలని ఆశిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బీసీల సంక్షేమం కోసం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రతి బీసీ సమాజ సభ్యుడు హర్షించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ బిల్లును అమలు చేసేలా అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్‌ను అడ్డుకునే వారిని ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. రజక సంఘ సోదరులు, బీసీ సంఘాలు ఈ తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

## షురూ అయిన ఎన్నికల నామినేషన్లు

భిక్కనూరు అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి)
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నుండి 9 /10 /2025 నుండి 11/10/2025 వరకు ఎంపీటీసీ లకు మండల పరిషత్ కార్యాలయం లో మరియు జెడ్పీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు మండల సమైక్య సమావేశ కార్యాలయం నందు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని, ఈ నామినేషన్ల ప్రక్రియ ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 వరకు అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి తెలిపారు.

## మద్యం దుకాణాన్ని తొలగించాలి



నాగిరెడ్డిపేట్,అక్టోబర్08(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో కొనసాగుతున్న మద్యం దుకాణాన్నిఅక్కడినుంచి తొలగించాలని గ్రామస్థులు బుధవారం కామారెడ్డిలోని ఎక్సైజ్ సూపరిండెంట్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సుభాష్ చంద్ర బోస్ కాలనిలో కొనసాగుతున్న మద్యందుకాణం ద్వారా మద్యం తాగి అక్కడే మూత్ర విసర్జన చేస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని,మహిళలు సాయంత్రం వేళ పొలం పనులు ముగించుకొని ఇళ్లకు చేరుకుంటున్న సమయంలో మద్యం ప్రియులు దారి లేకుండ ఇబ్బందులు కలుగజేస్తున్నారని,కొందరు మద్యం సేవించి సొయి తప్పి ఇండ్ల సమీపంలోనే నిద్రిస్తున్నారని అందువల్ల అట్టి మద్యం దుకాణాన్ని అక్కడినుంచి తొలిగించి గ్రామానికి దూరంగా ఏర్పాటు చేయాలనీ వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు వంశీకృష్ణ గౌడ్,ఫరీద్,వివేక్ రెడ్డి,లక్ష్మీ కాంతం,హన్మంత్ రెడ్డి, మచ్చేందర్ గౌడ్,కమ్మరి రవి,కిష్టగౌడ్,బడిగే రవి,సాయులు,హన్మంత్ ,బెస్త సంగయ్య,భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణ నిర్మూలన అందరి బాధ్యత

**జిల్లా విద్యాశాఖ అధికారి**

కామారెడ్డి రూరల్ అక్టోబర్ 8ప్రజ జ్యోతి
కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి రాజు టీచర్ వారి బృందం మనుషుల అక్రమ రవాణా నిర్ముళన లో ప్రజలు అందరు భాగస్వామ్యం అయినప్పుడే దీనిని సమూలంగా నివారించవచ్చు అని ప్రజ్వల స్వచ్చంద సంస్థ మరియు రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి సంస్థ ఆధ్వర్యంలో కేజీబీవీ స్కూల్ టేక్రియాల్ కామారెడ్డి లో నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ మూడు గ్రూప్ ఏర్పాటు చేసి మొదటి రోజు శిక్షణ ఇవ్వడం జరిగింది. డి ఈ ఓ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ ఎంతో మంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తున్న నేరపూరితమైన చర్య. దీనికి పేద మధ్య తరగతి అమ్మాయిలు, మహిళలు ఎక్కువ గా గురి అవుతున్నారు. స శిక్షణ కార్యక్రమంలో డీ ఈ ఓ రాజు జిల్లా మరియు ఎల్లయ్య కోర్స్ కోఆర్డినేటర్. మరియు ప్రజ్వల,ఫౌండేషన్ ప్రతినిధులు వై సంజీవులు కోఆర్డినేటర్, బి రాము కోఆర్డినేటర్ మరియు రాము శ్రీనివాస్ ,కామారెడ్డి జిల్లా స్కూల్ అసిస్టెంట్ టీచర్స్ సి ఆర్ పి లు చిరంజీవి రాములు, కాళిదాసు పాల్గొన్నారు.



# 14 జడ్పిటిసిలు, 136 ఎంపిటిసి స్థానాల నోటిఫికేషన్ సిద్ధం

## కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 8. (ప్రజాజ్యోతి)
జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల అధికారిని రాణి కుముదిని హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు పకడ్బందీగా జరగాలని, ముందుగానే క్షేత్ర స్థాయిలో సమీక్షించుకోవాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో సహకరించాలని, సెన్సిటివ్ ప్రదేశాలలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలో 14 జడ్పిటిసిలు, 136 ఎంపిటిసి స్థానాల నోటిఫికేషన్ సిద్ధంగా ఉన్నామని, ఇప్పటికే ఆర్వో, ఏఆర్వో లకు శిక్షణ పూర్తి చేసుకోవడం జరిగిందని, %వీజజ% బృందాలు అన్ని చురుగ్గా విధులు నిర్వహిస్తున్నాయని, గురువారం నోటిఫికేషన్ జారీ చేసి నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీగా ఏర్పాటు చేసుకోని సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ మరియు జెడ్పి సీఈఓ చందర్, డిఆర్వో సిహెచ్. మధుమోహన్, డిపిఓ మురళి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్పీ చైతన్య రెడ్డి పై చర్యలు తీసుకోవాలి :సిపిఎం.

**దళితుల పట్ల అమర్యాదగా వ్యవహరిస్తున్న ఏఎస్పి.**



భిక్కనూరు అక్టోబర్ 8 (ప్రజాజ్యోతి) దళితులు బడుగు బలహీన వర్గాల సమస్యలపై జరుగుతున్న దాడుల పట్ల బాధితులు స్టేషన్ ల చుట్టూ తిరిగి అలసిపోయి ఆమెను కలిసినప్పటికీ కుల వివక్షతను చూపిస్తూ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను నీరు కారుస్తుంది అని, కులంతర వివాహాలు చేసుకుని రక్షణ కల్పించాలని వెళ్లిన జంటల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, రక్షణ కల్పించకుండా చట్టాలను ధిక్కరిస్తున్న తీరు పట్ల దళితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయానికి కులాంతర వివాహాలు చేసుకున్న వారు తమ కార్యాలయానికి వచ్చి వారి సమస్యను మా దృష్టికి తీసుకురావడం జరిగింది. అని పూర్తి వివరాలతో ఎస్సీ ఎస్టీ కమిషన్ ,ఎస్పీ డీజీపీకి ఫిర్యాదు అందిస్తామని, కామారెడ్డి జిల్లాలోని దళిత ప్రజా సంఘాల నాయకులు,ప్రజాస్వామ్యవాదులు ఏ ఎస్ పి చైతన్య రెడ్డి తీరును తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కొత్త నరసింహులు మాట్లాడుతూ..భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ వ్యవస్థలో కులాలు ఉండవు మనుషులంతా సమానంగా ఉండాలన్న లక్ష్యంతో కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ కల్పించాలని, ఆర్థిక సహకార అందించాలని రాజ్యాంగంలో పొందిపరిచిన అంశాలను పరిగణలోనికి తీసుకోకుండా, ఆమె ఇష్టానుసారంగా వ్యవహరించడం, నాయకుల పట్ల అవగాహన లేకపోవడం పట్ల ఆయన మండిపడ్డాడు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

మద్నూర్ అక్టోబర్ 08 ప్రజా జ్యోతి
డోంగ్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. మండల అధ్యక్షులు ధనుంజయ్ పటేల్ మండల యూత్ ప్రెసిడెంట్ సచిన్ వారితో పాటు ఆరు మంది బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు మరియు యువకులు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరగడం శు భపరిణామమని అన్నారు..ముఖ్యంగా యువత బీజేపీ యొక్క మోసపూరిత వాగ్దానాలు,ప్రజా వ్యతిరేఖ విధానాలు, దేశ ప్రజల మధ్య మత ఘర్షణలు సృష్టించి రాజకీయ లబ్ది పొందడం వంటి వాటిని గ్రహించి ఆ పార్టీని వీడి..నిరంతరం ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటు పడుతూ దేశ ప్రజలకు ప్రేమను పంచుతూ సోదర భావాన్ని పెంపొదించడానికి కృషి చేస్తున్న రాహుల్ గాంధీ నాయకత్వంలో పని చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా అభినందనలు తెలిపారు.. దేశ వ్యాప్తంగా ప్రజలలో చైతన్యం మొదలయ్యిందని, బీజేపీ కుట్రలను గ్రహిస్తున్నారని, రానున్న రోజుల్లో బీజేపీ పార్టీని బొంద పెట్టడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు..



# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 8 (ప్రజా జ్యోతి)
తెలంగాణ ప్రత్యేక పోలీస్ 7వ బెటాలియన్ డిచ్పల్లి లో కమాండెంట్ దంపతులుభవాని సత్యనారాయణ ఆధ్వర్యంలో బెటాలియన్ ఆవరణలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి వనవిహారం చక్క స్నానం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ ఉత్సవంలో అదనపు కమాండెంట్ శ్రీ చ.చ సాంబశివరావు, అసిస్టెంట్ కమాండెంట్స్ కె.పి. సత్యనారాయణ, ఆర్ ఐ ఎస్, ఆర్ఎస్ఐఎస్, సిబ్బంది, కుటుంబ సభ్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు శ్రద్ధగా ఉత్సవాలను వీక్షించి, స్వామి భక్తి జ్ఞానాన్ని అనుభవించారు.





# పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 8 (ప్రజా జ్యోతి)
రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని సూచించారు. బుధవారం నాడు పోలీస్ కార్యాలయం లోని కమండ్ కంట్రోల్ హల్ లో పోలీస్ కమీషనర్ అధ్యక్షతన పోలీసు అధికారులతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో తక్షణం ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని తెలిపారు. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని , నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుందని వివరించారు. వెంటనే కమీషనరేట్ కేంద్రంలో ఎలక్షన్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని , దీనికి అనుభవజ్ఞులైన అధికారులను , సిబ్బందిని కేటాయించామని తెలిపారు. అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర చెక్ పోస్టు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని , ఈ చెక్ పోస్టుల వద్ద ముమ్మర వాహన తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సరైన ఆధారాలు లేకుండా ₹50 వేల కంటే ఎక్కువ నగదును వెంట తీసుకువెళ్లరాదని, సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీ జి. బస్వా రెడ్డి , నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ ఏసీపీలు శ్రీ రాజా వెంకట్ రెడ్డి , శ్రీనివాస్, శ్రీ వెంకటేశ్వర్లు , సిసిఆర్బిసిఐ శ్రీ సతీష్ , ఎలక్షన్ సెల్ సీఐ శ్రీ వీరయ్య, జిల్లాలోని సి.ఐలు ఎస్.ఐ లు , ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంగారాం కుటుంబాన్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 8 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ సిరికొండలోని చందు సెలక్షన్,సూర్య సెలక్షన్ బట్టల దుకాణానికి చెందిన తండ్రి మదా చిన్నగంగారాం ఇటీవల మరణించిన సందర్భంలో బుధవారం బి.ఆర్.ఎస్. నాయకులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి జగన్ ప్రసాద్, మదా గంగాధర్ పరమార్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరబోయిన శ్రీనివాస్, బి.ఆర్.ఎస్. మాజీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ ఆన్సర్, చీమనపల్లి చిన్నరెడ్డి, ఆకుల తిరుమాల్, భూషణ్ రెడ్డి, మురళి, మల్యాల సుమన్, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు.



ఎడపల్లి అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి)
ఎడపల్లి మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎడపల్లి తహసిల్దార్ దత్తాత్రేయ ప్రారంభించారు. మండలంలోని మంగళ్ పహాడ్, వడ్డేపల్లి, ధర్మారం, బ్రాహ్మణపల్లి, దుబ్బ తండా, జమలం, గ్రామాలలో ఐకెపి ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినందున రైతులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ దత్తాత్రేయ కోరారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2,389 బి గ్రేడ్ రకం ధాన్యానికి 2,369 రూపాయలను ప్రభుత్వం ఇస్తుందన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేటసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన ధాన్యానికి వారం రోజుల్లోనే రైతు ఖాతాల్లో డబ్బులు జమవుతాయని ఆయన అన్నారు. దళారులకు ధాన్యాన్ని విక్రయించకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించి లాభాలు పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం రాజేందర్, ఎడపల్లి మండల, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు హేమలత, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, భాస్కర్ ,సాయిలు, మధు, వినోద్, పాండురంగం, రాము, శాంత, సునీత, సిబ్బంది ,రైతులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల నిధుల విరాళం

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 8 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ మోపాల్ మండలంలో దొంగతనాలు, ఇతర నేరాల వృద్ధి నేపథ్యంలో ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసే ప్రాజెక్ట్‌లో స్థానికులు ముందుకు వచ్చి సహకరిస్తున్నారు. కంజర గ్రామానికి చెందిన దుర్గా మాత నిర్వాహకులు భూమన్న మోపాల్ పోలీస్‌కు సీసీ కెమెరాల కోసం 20 వేలు విరాళం అందజేశారు. పోలీసులు ప్రజలకు సీసీ కెమెరాల అవసరం, వాటి ఉపయోగం గురించి అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మోపాల ఎస్సై మాట్లాడుతూ...ప్రతి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహకరించాలని, ఇది దొంగతనాలు, నేరాల నివారణలో కీలకంగా ఉంటుంది అని అన్నారు.

# అంతరించిపోతున్న వన్యప్రాణులను సంరక్షించాలి

## సత్యశోద ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్ నర్సయ్య

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 8 (ప్రజా జ్యోతి)
జీవావరణ మనుగడ సకల ప్రాణులకు ప్రధానమని, జీవ వైవిధ్యం ప్రగతి పరిణామాలకు సూచికలాంటిదని, సహజ వనరులను, అంతరించిపోతున్న వన్యప్రాణులను సంరక్షించాలని, వన్యప్రాణులతోనే మానవ మనుగడ అని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య అన్నారు. జాతీయ వన్య ప్రాణి వారోత్సవాలను (02 అక్టోబర్ నుండి 08 వరకు) పురస్కరించుకొని సత్యశోధక్ పాఠశాల నేషనల్ గ్రీన్ కోర్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ ప్రత్యేక కార్యక్రమాలు, పోటీలను నిర్వహించారు. వారోత్సవాల ముగింపు సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ.. ప్రపంచీకరణ, పారిశ్రామీకరణ పేరిట జరుగుతున్న ఆగడాల వలన సమస్త ప్రాణులకు, జీవ జాతులు అంతరించి పోయేలా ముప్పు వాటిల్లుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ,అడవుల పెంపుదల వన్య ప్రాణుల సంరక్షణ, కాలుష్య నివారణ పట్ల ప్రతీ ఒక్కరూ




బాధ్యతగా ఉండాలని తెలిపారు. మానవ జాతి వికాసంలో వన్య ప్రాణుల పాత్ర విడదీయలేనిదని, వృక్షాల, జంతువుల ప్రమేయం లేని మానవ జాతిని ఊహించ తరం కానిదన్నారు. ఈ సందర్భంగా వన్య ప్రాణుల ప్రాధాన్యత పై నిర్వహించిన వ్యాసరచన, చిత్ర లేఖనం, నాటికల పోటీలలో విజేతలయిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ కోర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.గా పదోన్నతి పాకాల ఈశ్వర్

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 8 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం పాకాల గ్రామానికి చెందిన లింబద్రి కుమారుడు ఈశ్వర్ పోలీస్ శాఖలో క్రమంగా ఎదిగి, తాజాగా సబ్ ఇన్‌స్పెక్టర్ ఆ పోలీస్ (ఎస్.ఐ) గా పదోన్నతి పొందారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య చేతుల మీదుగా ఆయనకు పదోన్నతి పత్రం అందజేశారు. పోలీస్ సేవల్లో క్రమశిక్షణ, నీతి, నిజాయితీ, నిబద్ధతతో పని చేసినందుకు ఈ గుర్తింపు లభించినట్లు సహచరులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బామ్మర్ది, తుంపల్లి వర్జిన్ తండా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మోజిరాం మాట్లాడుతూ.. ఈశ్వర్ పోలీస్ శాఖలో సాధించిన ఈ విజయం గ్రామ యువతకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు.



# కమ్మేసిన పొగమంచు

నాగిరెడ్డిపేట్, అక్టోబర్08(ప్రజా జ్యోతి)బీ నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో బుధవారం ఉదయం దట్టమైన పొగమంచు వ్యాపించింది. రోడ్లపై మంచు దుప్పటి కప్పినట్లు ఉండడంతో దాదాపు 500 మీటర్ల దూరం వరకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ఉదయం పూట కూడా లైట్లు వేసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇండ్లు, చెట్లు, వాహనాలపై మంచు తుంపర్లు కురిశాయి. శీతల గాలులు వణికించాయి. పొగమంచు ధాటికి రోడ్లపై ఏమి కనిపించకపోవడంతో వాహనదారులు హెడ్‌లైట్లు వేసుకుని ప్రయాణించారు.



## పత్తి అమ్మాలంటే స్లాట్ బుక్ చేసుకోవాలి

ఎల్లారెడ్డి అక్టోబర్ 08 (ప్రజా జ్యోతి) పత్తి రైతులు కేంద్ర ప్రభుత్వము నిర్ణయించిన కనీస మద్దతు ధర రూ.8110 కి అమ్ముకోవాలంటే ముందస్తుగా సీసీఐ కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ హైదరాబాద్ సంయుక్త సహాలకులు మల్లేష్ అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లాలోని కళాభారతి ఆడిటోరియంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ హైదరాబాద్ సంయుక్త సంచాలకులు ఇ.మల్లేశం అవగాహన సదస్సును నిర్వహించారు. యాప్ ద్వారా నిర్ణీత తేదీ సమయంలో సంబంధిత కాటన్ జిన్నింగ్ మిల్లుకి వెళ్లాలని, పత్తి అమ్మకాల్లో వచ్చే సమస్యలు, సందేహాల నివృత్తి కోసం టోల్ ఫ్రీ నంబర్ 18005995779 కు పత్తి రైతులు కాల్ సద్వినియోగం చేసుకోవాలన్నరు.కొనుగోలు కేంద్రాల వివరాలు పత్తి అర్హత, అమ్మకాల వివరాలు, చెల్లింపుల వివరాలు తెలుసుకోవడానికి వాట్సాప్ 8897281111 నెంబర్ కు సంప్రదించల్లన్నారు.సంబంధిత వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించి వారికి కనీస మద్దతు ధర లభించే విధంగా చూడాలని అధికారులకు కొరకు. వ్యవసాయ శాఖ డీఏఓ నిజామాబాద్ గోవింద్, ఏడీఎస్, ఏఈఓఎస్, ఏఓఎస్, మార్కెటింగ్ శాఖ డీఎంఓఎస్ గంగు,రమ్య, సీసీఐ సీపీఓలు పాల్గొన్నారు.




## దట్టమైన పొగమంచు

ఎల్లారెడ్డి అక్టోబర్-8(ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి మండలంలోని పరిసర ప్రాంతాల్లో బుధవారం ఉదయం దట్టమైన పొగమంచు వ్యాపించింది. రోడ్లపై మంచు దుప్పటి కప్పినట్లు ఉండడంతో దాదాపు పది మీటర్ల దూరం వరకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ఉదయం పూట కూడా లైట్లు వేసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నిన్నటి వరకు వర్షాలు కురవడంతో ఒక్కసారిగా పొగమాంచు కమ్ముకుంది.

